# ఆదికాండము 19 వ అధ్యాయము

## లోతు తప్పించుకొని పారిపోవుట/సొదమ గొమొఱ్ఱాల నాశనము

ఆ సాయంకాలమందు ఆ ఇద్దరు దేవదూతలు సొదొమ చేరునప్పటికి లోతు సొదొమ గవినియొద్ద కూర్చుండియుండెను. లోతు
వారిని చూచి వారిని ఎదుర్కొనుటకు లేచి సాష్టాంగ నమస్కారము చేసి 2 – నా ప్రభువులారా, దయచేసి మీ దాసుని యింటికి వచ్చి
రాత్రి వెళ్లబుచ్చికాళ్లు కడుగుకొనుడి, మీరు పెందలకడ లేచి మీ త్రోవను వెళ్లవచ్చుననెను. అందుకువారు–ఆలాగు కాదు, నడివీధిలో
రాత్రి వెళ్లబుచ్చెదమని చెప్పిరి3 అయినను అతడు మిక్కిలి బలవంతము చేసినప్పుడు వారు అతని తట్టు తిరిగి అతని యింట ప్రవేశించిరి.
అతడు వారికి విందుచేసి పొంగని రొట్టెలు కాల్చగా వారు భోజనము చేసిరి. 4 వారు పండుకొనక ముందు ఆ పట్టణస్థులు, అనగా
సొదొమ మనుష్యులు,బాలురును వృద్ధులును ప్రజలందరును నలుదిక్కులనుండి కూడివచ్చి ఆ యిల్లు చుట్టవేసి 5 లోతును పిలిచి–
ఈ రాత్రి నీయొద్దకు వచ్చిన మనుష్యులు ఎక్కడ? మేము వారిని కూడునట్లు మా యొద్దకు వారిని వెలుపలికి తీసికొని రమ్మని అతనితో
చెప్పగా6 లోతు వెలుపల ద్వారము నొద్దనున్న వారి దగ్గరకు వెళ్లి తన వెనుక తలుపువేసి7– అన్నలారా, ఇంత పాతకము కట్టుకొనకుడి;
8 ఇదిగో పురుషుని కూడని యిద్దరు కుమార్తెలు నాకున్నారు. సెలవైతే వారిని మీ యొద్దకు వెలుపలికి తీసికొని వచ్చెదను, వారిని
మీ మనస్సు వచ్చినట్లు చేయుడి వారు–వీడెవడో మనలోనికు వి పరదేశిగావచ్చి తీర్పరిగానుండ చూచు చున్నాడు; కాగా వారికంటె
నీకు ఎక్కువ కీడు చేసెదమని చెప్పి లోతు అను ఆ మనుష్యునిమీద దొమ్మిగాపడి తలుపు పగులగొట్టుటకు సమీపించిరి. 10 అయితే
ఆ మనుష్యులు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమ యొద్దకు తీసికొని తలుపు వేసిరి. 11 అప్పుడు వారు పిన్నలు మొదలు
కొని పెద్దలవరకు ఆ ఇంటి ద్వారము దగ్గరనున్న వారికి కనుమబ్బు కలుగజేయగా వారు ద్వారము కనుగొనలేక విసికిరి. 12 అప్పుడా
మనుష్యులు లోతుతో– ఇక్కడ నీకు మరియెవరున్నారు? నీ అల్లుని నీ కుమారులను నీ కుమార్తెలను ఈ ఊరిలో నీకు కలిగిన వారి
నందరిని వెలుపలికి తీసికొనిరమ్ము; 13 మేము ఈ చోటు నాశనము చేయవచ్చితిమి; వారిని గూర్చిన మొర యెహోవా సన్నిధిలో
గొప్పదాయెను గనుక దాని నాశనము చేయుటకు యెహోవా మమ్మును పంపెనని చెప్పగా 14 లోతు బయటికి వెళ్లి తన కుమార్తెలను
పెండ్లాడనైయున్న తన అల్లుళ్లతో మాటలాడి–లెండి, ఈ చోటు విడిచిపెట్టి రండి; యెహోవా ఈ పట్టణమును నాశనము చేయబోవు
చున్నాడని చెప్పెను. అయితే అతడు తన అల్లుళ్లదృష్టికి ఎగతాళి చేయువానివలె నుండెను. 15 తెల్లవారినప్పుడు ఆ దూతలు లోతును
త్వరపెట్టి–లెమ్ము; ఈ ఊరి దోషశిక్షలో నశించిపోకుండ నీ భార్యను ఇక్కడనున్న నీ యిద్దరు కుమార్తెలను తీసికొని రమ్మని చెప్పిరి.
16 అతడు తడవు చేసెను. అప్పుడు అతనిమీద యెహోవా కనికరపడుట వలన ఆ మనుష్యులు అతని చేతిని అతని భార్యచేతిని అతని
యిద్దరు కుమార్తెల చేతులను పట్టుకొని వెలుపలికి తీసికొని వచ్చి ఆ ఊరి బయటనుంచిరి. 17 ఆ దూతలు వారిని వెలుపలికి తీసికొని
వచ్చిన తరువాత ఆయన– నీ ప్రాణమును దక్కించుకొనునట్లు పారిపొమ్ము, నీ వెనుక చూడకుము. ఈ మైదానములో ఎక్కడను నిలువక
నీవు నశించిపోకుండ ఆ పర్వతమునకు పారిపొమ్మని చెప్పగా 18 లోతు– ప్రభువా ఆలాగు కాదు. ఇదిగో నీ కటాక్షము నీ దాసుని
మీద వచ్చినది; నా ప్రాణము రక్షించుటవలన నీవు నాయెడల కనుపరచిన నీ కృపను ఘనపరచితివి; 19 నేను ఆ పర్వతమునకు
తప్పించుకొని పోలేను; ఈ కీడు నాకు సంభవించి చచ్చిపోవుదునేమో 20 ఇదిగో పారిపోవుటకు ఈ ఊరు సమీపములో ఉన్నది, అది
చిన్నది, నన్నక్కడికి తప్పించుకొని పోనిమ్ము. అది చిన్నది గదా, నేను బ్రదుకుదునని చెప్పినప్పుడు 21 ఆయన –ఇదిగో నీవు చెప్పిన ఈ
ఊరు నాశనము చేయను. ఈ విషయములో నీ మనవి అంగీకరించితిని; 22 నీవు త్వరపడి అక్కడికి తప్పించుకొని పొమ్ము; నీవక్కడ
చేరువరకు నేనేమియు చేయలేననెను. అందుచేత ఆ ఊరికి సోయరు అను పేరు పెట్టబడెను. 23 లోతు సోయరుకు వచ్చినప్పుడు ఆ
దేశమున సూర్యుడు ఉదయించెను. 24 అప్పుడు యెహోవా సొదొమమీదను గొమొఱ్ఱామీదను యెహోవాయొద్ద నుండి గంధకమును
అగ్నిని ఆకాశమునుండి కురిపించి 25 ఆ పట్టణములను ఆ మైదానమంతటిని ఆ పట్టణములలో నివసించిన వారినందరిని నేల
మొలకలను నాశనము చేసెను. 26 అయితే లోతు భార్య అతని వెనుకనుండి తిరిగి చూచి ఉప్పు స్తంభమాయెను. 27 తెల్లవారినప్పుడు
అబ్రాహాము లేచి తాను యెహోవా సన్నిధిని నిలిచిన చోటికి వచ్చి 28 సొదొమ గొమొఱ్ఱాల తట్టును ఆ మైదానపు ప్రదేశము యావత్తును
చూడగా అదిగో ఆ ప్రదేశపు పొగ ఆవము పొగవలె లేచుచుండెను. 29 దేవుడు ఆ మైదానపు పట్టణములను పాడుచేసినప్పుడు దేవుడు
అబ్రాహామును జ్ఞాపకము చేసికొని, లోతు కాపురమున్న పట్టణములను నాశనము చేసినప్పుడు ఆ నాశనము మధ్యనలోతు నశించకుండ
అతని తప్పించెను.

**Chapter 19** :***The destruction of Sodom, and the deliverance of Lot***. 19:1 And there came two
angels to Sodom at even; and Lot sat in the gate of Sodom: and Lot seeing *them* rose up to meet them; and he bowed himself with
his face toward the ground; 19:2 And he said, Behold now, my lords, turn in, I pray you, into your servant's house, and tarry all
night, and wash your feet, and ye shall rise up early, and go on your ways. And they said, Nay; but we will abide in the street all

night. 19:3 And he pressed upon them greatly; and they turned in unto him, and entered into his house; and he made them a feast, and did bake unleavened bread, and they did eat. 19:4 But before they lay down, the men of the city, *even* the men of Sodom, compassed the house round, both old and young, all the people from every quarter: 19:5 And they called unto Lot, and said unto him, Where *are* the men which came in to thee this night? bring them out unto us, that we may know them. 19:6 And Lot went out at the door unto them, and shut the door after him, 19:7 And said, I pray you, brethren, do not so wickedly. 19:8 Behold now, I have two daughters which have not known man; let me, I pray you, bring them out unto you, and do ye to them as *is* good in your eyes: only unto these men do nothing; for therefore came they under the shadow of my roof. 19:9 And they said, Stand back. And they said *again,* This one *fellow* came in to sojourn, and he will needs be a judge: now will we deal worse with thee, than with them. And they pressed sore upon the man, *even* Lot, and came near to break the door. 19:10 But the men put forth their hand, and pulled Lot into the house to them, and shut to the door. 19:11 And they smote the men that *were* at the door of the house with blindness, both small and great: so that they wearied themselves to find the door. 19:12 And the men said unto Lot, Hast thou here any besides? son in law, and thy sons, and thy daughters, and whatsoever thou hast in the city, bring *them* out of this place: 19:13 For we will destroy this place, because the cry of them is waxen great before the face of the LORD; and the LORD hath sent us to destroy it. 19:14 And Lot went out, and spake unto his sons in law, which married his daughters, and said, Up, get you out of this place; for the LORD will destroy this city. But he seemed as one that mocked unto his sons in law. 19:15 And when the morning arose, then the angels hastened Lot, saying, Arise, take thy wife, and thy two daughters, which are here; lest thou be consumed in the iniquity of the city. 19:16 And while he lingered, the men laid hold upon his hand, and upon the hand of his wife, and upon the hand of his two daughters; the LORD being merciful unto him: and they brought him forth, and set him without the city. 19:17 And it came to pass, when they had brought them forth abroad, that he said, Escape for thy life; look not behind thee, neither stay thou in all the plain; escape to the mountain, lest thou be consumed. 19:18 And Lot said unto them, Oh, not so, my Lord: 19:19 Behold now, thy servant hath found grace in thy sight, and thou hast magnified thy mercy, which thou hast shewed unto me in saving my life; and I cannot escape to the mountain, lest some evil take me, and I die: 19:20 Behold now, this city is near to flee unto, and it is a little one: Oh, let me escape thither, (*is* it not a little one?) and my soul shall live. 19:21 And he said unto him, See, I have accepted thee concerning this thing also, that I will not overthrow this city, for the which thou hast spoken. 19:22 Haste thee, escape thither; for I cannot do any thing till thou be come thither. Therefore the name of the city was called Zoar. 19:23 The sun was risen upon the earth when Lot entered into Zoar. 19:24 Then the LORD rained upon Sodom and upon Gomorrah brimstone and fire from the LORD out of heaven; 19:25 And he overthrew those cities, and all the plain, and all the inhabitants of the cities, and that which grew upon the ground. 19:26 But his wife looked back from behind him, and she became a pillar of salt. 19:27 And Abraham gat up early in the morning to the place where he stood before the LORD: 19:28 And he looked toward Sodom and Gomorrah, and toward all the land of the plain, and beheld, and, lo, the smoke of the country went up as the smoke of a furnace. 19:29 And it came to pass, when God destroyed the cities of the plain, that God remembered Abraham, and sent Lot out of the midst of the overthrow, when he overthrew the cities in the which Lot dwelt.

## లోతు కుమార్తెలు తండ్రివలన గర్భవతులగుట.

30 లోతు సోయరులో నివసించుటకు భయపడి, తన యిద్దరు కుమార్తెలతో కూడ సోయరునుండి పోయి ఆ పర్వతమందు నివసించెను. అతడును అతని యిద్దరు కుమార్తెలును ఒక గుహలో నివసించిరి. 31 అట్లుండగా అక్క తన చెల్లెలితో– మన తండ్రి ముసలివాడు; సర్వలోక మర్యాద చొప్పున మనతో పోవుటకు లోకములో ఏ పురుషుడును లేడు. 32 మన తండ్రికి ద్రాక్షారసము త్రాగించి అతనితో శయనించి మన తండ్రి వలన సంతానము కలుగజేసికొందము రమ్మని చెప్పెను. 33ఆ రాత్రివారు తమ తండ్రికి ద్రాక్షారసము త్రాగించిన తరువాత అతని పెద్దకుమార్తె లోపలికి వెళ్లి తన తండ్రితో శయనించెను. కాని ఆమె ఎప్పుడు శయనించెనో యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియలేదు. 34 మరునాడు అక్క తన చెల్లెలిని చూచి– నిన్నటి రాత్రి నా తండ్రితో నేను శయనించితిని; ఈ రాత్రి అతనికి ద్రాక్షరసము త్రాగించిన తరువాత నీవు లోపలికి వెళ్లి అతనితో శయనించుము; ఆలాగున మన తండ్రివలన సంతానము కలుగజేసి కొందమని చెప్పెను. 35 ఆ రాత్రియు వారు తమ తండ్రికి ద్రాక్షారసము త్రాగించిరి. అప్పుడా చిన్నది లేచి అతనితో శయనించెను. ఆమె యెప్పుడు శయనించెనో యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియలేదు. 36 ఆలాగున లోతు యొక్క యిద్దరు కుమార్తెలు తమ తండ్రివలన గర్భవతులైరి. 37 వారిలో పెద్దది కుమారుని కని వానికి మోయాబను పేరు పెట్టెను. అతడు నేటివరకు మోయాబీయులకు మూల పురుషుడుగా ఎంచబడును. 38 చిన్నదికూడ కుమారుని కని వానికి బెన్నమ్మి అను పేరు పెట్టెను. అతడు నేటి వరకు అమ్మోనీయులకు మూలపురుషుడుగా ఎంచబడును.

***The sin and disgrace of Lot.*** 19:30 And Lot went up out of Zoar, and dwelt in the mountain, and his two daughters with him; for he feared to dwell in Zoar: and he dwelt in a cave, he and his two daughters. 19:31 And the firstborn said unto the younger, Our father *is* old, and *there is* not a man in the earth to come in unto us after the manner of all the earth: 19:32 Come, let us make our father drink wine, and we will lie with him, that we may preserve seed of our father. 19:33 And they made their father drink wine that night: and the firstborn went in, and lay with her father; and he perceived not when she lay down, nor when she arose. 19:34 And it came to pass on the morrow, that the firstborn said unto the younger, Behold, I lay yesternight with my father: let us make him drink wine this night also; and go thou in, *and* lie with him, that we may preserve seed of our father. 19:35 And they made their father drink wine that night also: and the younger arose, and lay with him; and he perceived not when she lay down, nor when she arose. 19:36 Thus were both the daughters of Lot with child by their father. 19:37 And the firstborn

bare a son, and called his name Moab: the same *is* the father of the Moabites unto this day. 19:38 And the younger, she also bare
a son, and called his name Benammi: the same *is* the father of the children of Ammon unto this day.